VISALAANDHRA Phone No. 75301 ఉదయం Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 268 | విజయవాడ 5—1—75 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	పతెంయిద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరానికు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

బెంగాల్ కెమికల్స్
బెంగాల్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
జి. వి. పరశురామ్ & కో.
హైదరాబాద్. A.P.

306838

ఇవిలోకం

"ఇది ఆకలి చావంటే నేనొప్పుకోను, పోషకాహార లోపంవల్ల జరిగి వుండొచ్చు."

ఆకలితో నిముషానికి 1500 మంది మృతి

న్యూఢిల్లీ, జనవరి 4

ప్రపంచంలో ప్రత్యేకించి ఆకలితో ప్రతి నిముషానికి 1500 మంది మరణిస్తున్నారు.

ఇదిఇలావుండగా ప్రపంచం మొత్తం మీద ఏటా ఆయుధోత్పత్తికి 24000 కోట్ల డాలర్లు ఖర్చవుతున్నాయి.

ఈఅభిప్రాయపడిన మేధావి ఒకరు ఎర్ హార్డ్ ఇంటర్నేషనల్ లా అసోసియేషన్ సమావేశంలో "మానవ హక్కులు" అన్న అంశంపై ప్రసంగిస్తూ పై వివరాలు తెలిపారు.

వ్యక్తిగత స్వేచ్ఛకంటె జీవకడానికి గల హక్కుకే ప్రాముఖ్యం ఇవ్వాలని అంటే అర్థలాది మందికి ఈ హక్కును నిరాకరించడం జరుగుతున్నదని ఆయన వివరాలు వ్యక్తం చేశారు.

ఎమిరేట్స్ అధ్యక్షులు బొంబాయి పయనం

న్యూఢిల్లీ, జనవరి 4

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షులు షేక్ జాయిద్ బిన్ ఖలీఫా తన పర్యటన ముగించుకొని నేడు బొంబాయికి బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, పశ్చిమబంగాళ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్, పెట్రోలియం, రసాయన శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయాలు వీడ్కోలు చెప్పారు.

హక్సర్‌చే బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ, జనవరి 4

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా శ్రీ పి. యన్. హక్సర్ నేటి ఉదయం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా శ్రీ హక్సర్‌ను నియమిస్తూ నిన్న అధికార ప్రకటన వెలువడిన విషయం పాఠకులకు విదితమే. శ్రీ హక్సర్ ప్రణాళికా సంఘం అయిదవ ఉపాధ్యక్షులు.

సర్వనాశనానికి దారితీసే జయప్రకాశ్ సంపూర్ణ విప్లవం

భారత కమ్యూనిస్టుపార్టి అధ్యక్షులు శ్రీ డాంగే విమర్శ

క్విలన్, జనవరి 3

జయప్రకాశ్ సంపూర్ణ విప్లవ వేదం దేశాన్ని సర్వనాశనం చేయడమేనని భారత కమ్యూనిస్టుపార్టి అధ్యక్షులు శ్రీ యస్ ఏ డాంగే నేడిక్కడ విమర్శించారు.

కేరళ కమ్యూనిస్టు సమితి పదవ మహాసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశాన్ని వామపక్ష దిశగా పురోగమించకుండా అరికట్టేందుకు కూడా ఈ ఉద్యమం ఉద్దేశించబడిందని ఆయనన్నారు.

సామాన్యజనులకు యీ పుష్యమంవల్ల మేలుకలుగుతుందని జయప్రకాశ్ నారాయణ్ పలికితే, ఆయన పుష్యమాన్ని కమ్యూనిస్టు పార్టి బలపరిచేందుకు సిద్ధంగా వుందని శ్రీ డాంగే వ్యక్తంచేశారు.

వ్యక్తిగతంగా జయప్రకాశ్ మీద కమ్యూనిస్టుపార్టికి శత్రుత్వంలేదు అయితే ఆయన ఉద్యమ లక్ష్యాలను, కార్యక్రమాలను మాత్రమే కమ్యూనిస్టుపార్టి వ్యతిరేకిస్తున్నదని శ్రీ డాంగే తెలిపారు.

పార్టి 10 వ మహాసభకు జాతీయసమితి రూపొందించిన ముసాయిదా రాజకీయ తీర్మానాన్ని ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులో దేశ పురోగతికి అవసరమైన సరైన రాజకీయ విధానం రూపొందించబడిందని ఆయనన్నారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన గల వామపక్షం కలసి ప్రభుత్వం పాదించిన విజయాలను ఆయన శ్లాఘించారు. విజయవంతంగా కార్యక్రమాలను అమలు పరచినందుకు దేశం వెలుపల కూడా కేరళ ప్రభుత్వం మంచి పేరు సంపాయించుకున్నదని ఆయనన్నారు.

జయప్రకాశ్ నారాయణ్ తన "సంపూర్ణ విప్లవం" లక్ష్యాలను నిర్వచిస్తే, ప్రస్తుతం ఆయన అనుచరులుగావున్న అనేకమంది అయనతో వుండరని శ్రీ డాంగే తెలిపారు.

కేరళ కమ్యూనిస్టు మహాసభ పిలుపు

క్విలన్, జనవరి 2

కాంగ్రెస్ ప్రభుత్వస్థానే వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వ స్థాపనకు తగిన బలాన్ని సమకూర్చేందుకు బలమైన ప్రజా, పోరాటాలను కొనసాగించవలసిందిగా యిక్కడ జరుగుతున్న కేరళ కమ్యూనిస్టు సమితి 10 వ మహాసభ నేడు పిలుపిచ్చింది.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెస్ అనుసరిస్తున్న పెట్టుబడిదారి విధానమే కారణమని మహాసభకు సమర్పించిన ముసాయిదా తీర్మానంలో పేర్కొనబడింది.

పశ్చిమదేశాల ఆర్థిక వ్యవస్థల నుండి మన ఆర్థిక వ్యవస్థను వేరుచేసి పెట్టుబడిదారీయేతర ప్రజాతంత్ర అభివృద్ధివిధానం అనుసరించడమే ఈ సంక్షోభానికి సరైన పరిష్కారం. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు అని ఆ తీర్మానం తెలిపింది.

అంతర్జాతీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతీయ విముక్తి ఉద్యమాలకు పరిస్థితులు పరిపక్వమయ్యాయి జాతీయ ప్రయోజనాలకు ఈ పరిస్థితిని భారత్ వినియోగించుకోవాలి అని ఆ తీర్మానం పేర్కొంది.

హింసాయుత శక్తులు; ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 3

దేశంలో హింసాయుత, విచ్ఛిన్నకర శక్తులు పనిచేస్తున్నాయని ప్రధాని శ్రీమతి గాంధి నేడు హెచ్చరించారు.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ 62 వ మహాసభలను ప్రారంభిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

ఈ శక్తులు ఎక్కడకు దారితీస్తాయో చైతన్యయుతమైన పౌరులందరూ ఆలోచించాలి

అంతర్జాతీయంగా వస్తున్న ప్రమాదాల దృష్ట్యా, నిర్మాణాత్మక పనిలోవున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఏ మాత్రం అంతరాయం కలిగినా మన భవిష్యత్తుకు తీరని నష్టం కలుగుతుందని ఆమె అన్నారు

శాంతియుత ప్రయోజనాలకోసం భారత్ జరిపిన అణుపరీక్ష శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత్ శక్తిసామర్థ్యాలు స్పష్టమయ్యాయి.

అధికారం చలాయించాలన్న కొన్ని అణ్వాయుధ దేశాల దర్పంవల్ల అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, పర్యవసానాలు పెరిగాయి అని ఆమె అన్నారు.

తక్కువ క్రమతో, తక్కువ వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధానాలను రూపొందించవలసిందిగా శాస్త్రవేత్తలను, సాంకేతిక నిపుణులను ఆమె కోరారు.

అనంతరం 22 మంది యువ శాస్త్రవేత్తలకు 1974 సంవత్సరానికి నేషనల్ సైన్స్ అకాడమి మెడల్స్‌ను బహూకరించారు.

వివిధ రాష్ట్రాలలో 'సంఘర్ష్' కమిటీలు

జయప్రకాశ్ విజ్ఞప్తి

భోపాల్, జనవరి 4

దేశం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల పరిష్కారానికి వివిధ రాష్ట్రాలలో "జన సంఘర్ష్, యువసంఘర్ష్" కమిటీలను నిర్మాణం చేయాల్సిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భోపాల్ రైల్వేస్టేషనువద్ద నేటిఉదయం ఆయన మాట్లాడుతూ "ప్రజలు సంయమనం పాటిస్తే నేను నడిపించగలను మార్గమే గాని, వారి కార్యావరణను రూపొందించలేను. నేను వారి (ప్రజల) ఉద్యమానికి నాయకత్వం వహించబానికే ముందు కొచ్చాను" అన్నారు.

మధ్యప్రదేశ్ ప్రజలు తమకు కావలసిందేమిటో తామే నిర్ణయించగలరన్నారు. సమాజంలోని చెడుగులను తొలగించేందుకు యువకులు సంఘటితం కావాలన్నారు.

ఇందిరాగాంధీ "గరీబీహఠావో" నినాదం దరిద్రాన్ని, నిరుద్యోగాన్ని పెంచిందన్నారు. అలాంటి సమస్యలను గాంధీ సిద్ధాంతం మాత్రమే పరిష్కరించగలదన్నారు.

ప్రజల పరిస్థితులను మెరుగు పర్చాలను జనే నిరక్ష రాజకీయ పార్టీలు ఒకవారి ప్రారంభమైన "విప్లవం" క్రమంగా నడిచేలా చూడాలని, 'కాంగ్రెస్ - కమ్యూనిస్టుపార్టీల కలయిక'ను వ్యతిరేకించే పార్టీలన్నీ కలసి ఒక ఐక్యకార్యావరణను రూపొందించాలని అన్నారు.

తమ తరపున ఎన్నికలలో ఒకే అభ్యర్థిని నిలిపి గెలిపించేందుకు ప్రయత్నించాలని ఆయన 'ప్రతిపక్ష' పార్టీలకు విజ్ఞప్తి చేశారు అలాంటి అభ్యర్థులను ఎంపికచేసే బాధ్యత తాను తీసుకోలేకున్నాడు.

రాజకీయ పార్టీలు మొదటి తరం నాయకులంతా ఎన్నికల్లో పాల్గొనవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తనకు లెనిన్‌కు మీద, గాంధీజీ మీద విశ్వాసం వున్నట్లు చెప్పుకున్నారు.

అశోక్ మెహతా హెచ్చరిక

పారిస్‌లో, జనవరి 4

వియోజకవర్గాల శీఘ్ర పునర్విభజన పూర్తికాకుండా ఆకస్మిక ఎన్నికలు జరిపేందుకు ప్రయత్నించవద్దని సిండికేట్ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా నేడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రెండురోజులపాటు జరిగే సిండికేట్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

అహ్మదాబాద్‌లో అరుణపతాక జైత్రయాత్రకు ఘనస్వాగతం యిచ్చినప్పటి దృశ్యం

జయప్రదంగా కొనసాగుతున్న అరుణపతాక జైత్రయాత్రలు

న్యూఢిల్లీ, జనవరి 4

విజయవాడలో జరుగుతున్న భారత కమ్యూనిస్టుపార్టి పదవ మహాసభ జయప్రదానికై ప్రారంభమైన జైత్రయాత్రలు దాదాపు రాష్ట్రాలలో ముగిశాయి.

జమ్మూ కాశ్మీర్‌లో నుండి బయలుదేరిన ఒక జైత్రయాత్ర బృందం పంజాబ్, రాజస్థాన్‌లలో తమ యాత్రలు ముగించుకొని ప్రస్తుతం గుజరాత్‌లో పర్యటిస్తున్నది

అఖిల భారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అమరేంద్ర నారాయణ్ సింగ్ తమ అనుభవాలను గురించి అహ్మదాబాద్‌లో పత్రికా విలేకరులకు చెబుతూ, తమ జైత్రయాత్ర పంజాబ్‌ని, రాజస్థాన్‌లలో వేలకొలది ప్రజలకు అందజేశామని చెప్పారు.

ఇంఫాల్‌నుండి అఖిలభారత విద్యార్థి సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ అజీజ్ పాషా నాయకత్వాన బయలుదేరిన జైత్రయాత్ర మణిపూర్, నాగాలాండ్, అస్సాంలలో పర్యటనలు పూర్తిచేసుకొని పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించింది. దీనితోపాటు మేఘాలయనుండి ప్రారంభమైన బృందం కూడా కలిసింది.

మూడవ జైత్రయాత్రను జమ్మూలో కమ్యూనిస్టు పార్టి కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఫరూకీ డిసెంబరు 26 న ప్రారంభించారు. బీహార్ యువజనసమాఖ్య కార్యదర్శి శ్రీ జోగీందర్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ యువజన సమాఖ్య నాయకులు శ్రీ అన్వర్ అలీఖాన్ నాయకత్వాన బయలుదేరిన ఈ బృందం జమ్మూ, కాశ్మీర్‌లలో తమ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని హర్యానాలో ప్రవేశించింది.

డిసెంబరు 16 న ఢిల్లీలో బయలుదేరిన మరొక జైత్రయాత్ర బృందం ఉత్తర ప్రదేశ్‌లో పర్యటన పూర్తిచేసుకొని బీహార్ చేరుకుంది.

దక్షిణభారతంలో యీ జైత్రయాత్రలు యీ నెలలో ప్రారంభమవుతాయి. జనవరి 16 న కన్యాకుమారినుండి ఒక జైత్రయాత్రా బృందం బయలుదేరుతుంది. కొచ్చిన్ నుండి యువ మహిళల బృందం యీ నెల 8 న బయలుదేరుతుంది.

ఈ బృందాలు పర్యటన జరుపుతున్న ప్రతిచోటా సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయి అందులో విద్యా సంస్కరణలు, నిరుద్యోగ సమస్య, ధరల పెరుగుదల, విద్యార్థి యువజనుల ప్రజాతంత్ర హక్కులపట్ల కమ్యూనిస్టుపార్టి విధానం గురించి వివరించడం జరుగుతున్నది.

(పి. టి. ఐ.)

"ఇది రాజకీయ హత్య" : శశిభూషణ్ వ్యాఖ్య

పనాజీ, జనవరి 4

రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా మృతి రాజకీయ హత్య అని మరొకటి కాదని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ శశిభూషణ్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

తీవ్ర మితవాదులు, తీవ్రఅతివాదులు, సి. ఐ. ఏ. సహకారంతో ఈ రాజకీయ హత్య కుట్రను పన్నారని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తీవ్రవాదుల కీలుబొమ్మగా మారిపోయారని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ అంతర్జాతీయ వాతావరణాన్ని తక్కువ అంచనా వేయకూడదని మధ్యంతర ఎన్నికలు జరగాలని సూచించారు.

"కొంతకాలంపాటు పరిమిత నియంతృత్వాన్ని కొనసాగించటానికి కోరుకొంటున్నానన్నారు.

అవిశ్వాస తీర్మానం తిరస్కృతి

ఉత్తరప్రదేశ్ శాసనసభలో

లక్నో, జనవరి 4

బహుగుణ మంత్రివర్గంపై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నిన్న శాసనసభ తిరస్కరించింది.

ఓటింగుకు ముందుగా అవినీతి మంత్రుల ప్రవర్తనపై న్యాయవిచారణను ఉత్తమ్ యివ్వాలని లేదా కమిటీని నియమించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వతిరస్కరించినందుకు నిరసనగా భారతీయ లోక్‌దళ్ సభ్యులు వాకౌట్ చేశారు

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సభ్యులు ఓటింగ్‌కుముందు వాకౌట్ చేయటాన్ని గమనించిన స్పీకర్ శ్రీ వాసుదేవ్ సింగ్ తీర్మానాన్ని త్రోసిపేశారు.

భారత - అమెరికా అధికార్ల చర్చలు

గోధుమ సరఫరా పై

వాషింగ్టన్, జనవరి 3

భారతదేశానికి 3 లక్షల టన్నుల గోధుమలను సరఫరాచేసే విషయంపై ఒప్పందానికి అవగాహనం వున్న ఇరుదేశాల ఎరిష్కారానికి భారత, అమెరికా అధికారులు నిన్న ఇక్కడ సమావేశమయ్యారు.

ఒప్పందం అమలులో వున్నంతకాలం భారతదేశం ఇతరదేశాలకు గోధుమలను ఎగుమతిచేయరాదని అమెరికా కలిగిస్తున్న షరతులను భారతదేశం అంగీకరించలేదు

ఈ విషయంలో స్పష్టత వుండాలని భారతదేశం భావిస్తున్నది.

తమిళనాడు రైతులకు బోనస్

మద్రాసు, జనవరి 4

లెవీ ధాన్యాన్ని అడిగించుకోకుండా ఐచ్ఛికంగా ప్రభుత్వానికి అందచేసే రైతులకు తమిళనాడు ప్రభుత్వం క్వింటాలుకు 10 రూపాయలచొప్పున బోనస్ ఎలాటించింది

ఈ బోనస్ ఎకరం పచ్చి అరిసపంటకు మాత్రమే వర్తిస్తుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ విలేకరులకు పై విషయం తెలుపుతూ బహిరంగా లెవీ ధాన్యం యివ్వని రైతులకు ఇది వర్తించదని వివరించారు.

ప్రస్తుత లెవీ రేట్లు క్వింటాలు 1 కు. 74 నుండి 86 దాకా ఉన్నాయి.

బాంబు దాడిపై సమగ్ర దర్యాప్తు

పాట్నాలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

పాట్నా, జనవరి 4

శ్రీ మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు దాడిపై అధికారులే సమగ్ర దర్యాప్తు జరపనున్నదని హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

పాట్నా విమానాశ్రయంలో ఆయన పత్రికావిలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు శ్రీ మిశ్రా అంత్యక్రియలకు వెళ్ళేముందుగా ఆయన పత్రికలవారితో మాట్లాడారు ఇతర ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకు ఆయన నిరాకరించారు.

గాయపడిన శాసనసభ్యునిమృతి

పాట్నా, జనవరి 4

సమస్తిపూర్ బాంబు దాడిలో గాయపడిన కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ సూరజ్ నారాయణ్‌యాదవ్ నేడు మృతిచెందారు.

మధ్యాంగా వైద్యకళాశాల ఆస్పత్రిలో ఆయన నేడు మృతిచెందినట్లు అధికార సమాచారం యిక్కడకు అందింది

దీంతో ఈ బాంబు దాడిలో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు పెరిగింది.

బీహార్ అసెంబ్లీ వాయిదా

పాట్నా, జనవరి 4

బీహార్ శాసనసభ శీతాకాల సమావేశం నేడు విరవధికంగా వాయిదావేయబడింది. రైల్వే మంత్రి శ్రీ మిశ్రా మృతివల్ల సంతాప తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం స్పీకర్ శ్రీ హరినాథ్ మిశ్రా సమావేశాన్ని వాయిదా వేశారు.

జగన్నాథ్ మిశ్రా పరిస్థితి మెరుగు

పాట్నా, జనవరి 4

బాంబు దాడిలో గాయపడిన బీహార్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా

(మిగతా 5 వ పేజీలో)

భౌతికకాయానికి అంత్యక్రియలు

బాలువాఖిర్ (బీహార్), జనవరి 4

నిన్న మరణించిన రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా భౌతికకాయానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి

ఆయన స్వగ్రామం సమీపంలోని ఒక మామిడితోటలో వేదపఠనం మధ్య అంత్యక్రియలు జరిగాయి

ఆయన కుమారుడు విజయకుమార్ మిశ్రా మధ్యాహ్నం 2.15 గంటలకు చితికి నిప్పంటించారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బరువా, హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పోర్టు పోలియోలేని మంత్రి ఉమాశంకర్ దీక్షిత్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, శ్రీ యస్. యస్. రే బీహార్ ముఖ్యమంత్రి గఫూర్, బీహార్ మంత్రిమండలి సభ్యులు, కాంగ్రెస్ ఎం. పీ. లు. దాస్త్రి లెవిస్లేచర్లు అంత్యక్రియలకు హాజరయ్యారు.

అంత్యక్రియలు ముగిసిన వెంటనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి ఢిల్లీ చేరుకున్నారు.

ఇరుపురు మహారాష్ట్ర మంత్రులకు గాయాలు

కారు ప్రమాదంలో

బొంబాయి, జనవరి 4

ఇక్కడికి సమీపంలోని చెంబూరు వద్ద నేటి ఉదయం జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరుమహారాష్ట్రమంత్రులుగాయపడ్డారు

వారు ప్రయాణం చేస్తున్నకారు కరెంటు స్తంభానికి గుద్దుకోవడంతో ప్రమాదం సంభవించింది

గాయపడిన గృహ నిర్మాణాల మంత్రి శ్రీ రూపాంతేలను, గృహనిర్మాణ సెస్ మంత్రి శ్రీ ఖంతేను బొంబాయిలోని ఆసుపత్రిలో చేర్చారు

కారు డ్రైవరుకు, మంత్రుల అంగరక్షకునికి కూడా గాయాలు తగిలాయి.

తమిళనాడు రైతులకు బోనస్

మద్రాసు, జనవరి 4

లెవీ ధాన్యాన్ని అడిగించుకోకుండా ఐచ్ఛికంగా ప్రభుత్వానికి అందచేసే రైతులకు తమిళనాడు ప్రభుత్వం క్వింటాలుకు 10 రూపాయలచొప్పున బోనస్ ఎలాటించింది

ఈ బోనస్ ఎకరం పచ్చి అరిసపంటకు మాత్రమే వర్తిస్తుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ విలేకరులకు పై విషయం తెలుపుతూ బహిరంగా లెవీ ధాన్యం యివ్వని రైతులకు ఇది వర్తించదని వివరించారు.

ప్రస్తుత లెవీ రేట్లు క్వింటాలు 1 కు. 74 నుండి 86 దాకా ఉన్నాయి.

శోభనబాబు
శాంతి
76 రాజారావు ఎవెన్యు
మద్రాసు 600028

కుమారి కౌమాక్షి, కుమారి ఉమ గార్లకు—

మీరు వ్రాసిన ఉత్తరం చదివి చాలా ఆనందించాను. నాపట్ల మీరు చూపుతున్న ఆదరాభిమానాలకు నే నెంతో కృతజ్ఞుణ్ణి

ఈ నెల 11 న విడుదలవుతున్న శ్రీలక్ష్మీప్రొడక్షన్స్ వారి "దేవుడు చేసిన పెళ్ళి" చిత్రంలో నేను పోషించిన పోస్ట్‌మేన్ పాత్రను గురించి నా అభిప్రాయం తెలియపరచమని అభిమానులు వ్రాస్తున్న ఉత్తరాలు వేలసంఖ్యలో అందుతున్నవి

నిత్యజీవితంలో ప్రతివ్యక్తికి చాలా దగ్గరవాడు పోస్టుమేన్ కుంబికీ-చెడుకీ, మనిషికీ-మనిషికీ మధ్య వారధి లాంటివాడు పోస్టుమేన్ దేవుని దృష్టిలో మానవులంతా సమానమేనంటారు. అంతకన్నా నిజం పోస్టుమేన్ దృష్టిలో మనుష్యులందరూ సమానం. అందరకూ చిరునవ్వుతో తమ తమ ఉత్తరాలను అందించే మంచి మనిషి పోస్టుమేన్ అట్టి ఉన్నతమైన క్రొత్త తరహా పాత్రను నాకు శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి "దేవుడు చేసిన పెళ్ళి"లో లభించింది. ఈ పాత్రకు నేను నాశక్తి, వంచన లేకుండా న్యాయం చేశానని భావిస్తున్నాను

ఇంతకుముందు నా చిత్రాలను ఎంతగానో ఆదరించి ప్రోత్సహించిన మీరు "దేవుడు చేసిన పెళ్ళి"ని కూడా చూసి, ఆదరించి, మీ అమూల్య అభిప్రాయాలు అందజేస్తారని ఆశిస్తాను

శెలవు
మీ అభిమాన నటుడు
శోభనబాబు

కామారంలో 150 మంది మార్క్సిస్టుపార్టీ సభ్యుల రాజీనామా

భారత కమ్యూనిస్టుపార్టి లో సభ్యత్వానికి విజ్ఞప్తి

వరంగల్, జనవరి 4

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా కామారం గ్రామంలో మార్క్సిస్టు పార్టీ సభ్యులు 150 మంది ఈ నెల 1 వ తేదీన రాజీనామాచేసి భారత కమ్యూనిస్టుపార్టీలో సభ్యత్వం యివ్వాలిందిగా కోరారు

ఈ రాజీనామా నిర్ణయాన్ని కరపత్రాలు ప్రచురించి నంచిపెట్టారు నర్సంపేట తాలూకాలో మార్క్సిస్టు పార్టీకి బలమైన కేంద్రాలలో ఈ గ్రామం ఒకటి. రాష్ట్ర భావనపళ్ళు మార్క్సిస్టుపార్టి కరపత్రం ఎర్రెక్ అభ్యర్థి కూడా ఈ తాలూకానుండే ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే.

(వి. వి.)

అనావృష్టి ప్రాంతాలుగా 853 గ్రామాలు

అజ్మీర్, జనవరి 4

అజ్మీర్ జిల్లాలోని 976 గ్రామాలలో 853 గ్రామాలు అనావృష్టికి గురైన గ్రామాలుగా రాజస్థాన్ ప్రభుత్వం ప్రకటించినట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

పెప్టెంబరు 30 వ తేదీవరకూ కురిసిన వర్షపాతం ఆధారంగా వీటిని ఎంపికచేశారు.

విశాలాంధ్ర

1975 జనవరి 5 ఆదివారం

రాష్ట్ర వార్షిక ప్రణాళిక

రాష్ట్ర ఐదవప్రణాళికలోభాగంగా1975-76ఆర్థికసంవత్సరానికిరెండవ వార్షిక ప్రణాళిక పరిమాణాన్నిపైప్రణాళికాసంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులమధ్య గతివారంలో చర్చలుజరిగాయి. ఈ చర్చలలో పరిమాణాన్ని వనరుల లభ్యమైన మేరకే అంటే రు. 131.46 కోట్లకే పరిమితం చేయాలని, అదనపు వనరుల సమీకరణంబట్టి ఆ నిష్పత్తిలో పెంచవచ్చునని ప్రణాళికా సంఘ సలహాదారులు సూచించారని ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. ఇది మొదటి వార్షిక ప్రణాళిక సవరింపబడిన పెట్టుబడి రు. 142.33 కోట్లకన్నాకూడా తక్కువ అని, ప్రస్తుతి అవసరాలనుబట్టి రెండవ వార్షిక ప్రణాళిక పెట్టుబడి కనీసం 189.84 కోట్లయినా వుండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో వున్న యిరిగేషన్, విద్యుత్ పథకాలు అనుకొన్నట్లు పూర్తి చేసేందుకు వచ్చే వార్షిక ప్రణాళికలో ఈ రెండు రంగాలకే రు. 120 కోట్లు పెట్టుబడి కనీసావసరమని, ఎట్టి పరిస్థితిలోనూ ఈ మొత్తం కుదింపబడటానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా అభిప్రాయపడుతోంది ఈ రంగాలను తప్పిస్తే మిగతా రంగాలకు గత వార్షిక ప్రణాళికలో కేటాయింపులకన్నా అదనంగా ఏమీ చేర్చలేదని, అందువల్ల 1975-76 వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 190 కోట్లకు తగ్గకుండా నిర్ణయించవలసిందిగా ప్రణాళికా సంఘాన్ని, కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి తాను ఈ నెలలో ఢిల్లీ వెళ్ళనున్నట్లుకూడా ఆర్థికమంత్రి ప్రకటించారు.

కేంద్ర ఇంధనశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంలో ఇటీవల మంత్రి శ్రీ పంత్ చెప్పినదాన్నిబట్టి ఐదవ ప్రణాళికలో పూర్తిచేయవలసిన విద్యుత్ పథకాలలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టును నిధులకొరత కారణంగాచేర్చలేదని వెల్లడించినదాన్నిబట్టి చూచినా ఈ వార్షిక ప్రణాళికా పెట్టుబడి విషయమై రాష్ట్రప్రభుత్వం అదనపువనర్ల విషయములో గట్టిగా వ్యవహరించవలసివుంటుంది. ఎన్నడో నిర్మాణం మొదలైన శ్రీశైలం ప్రాజెక్టును వెనుకబడిన రాయలసీమ ప్రాంతి ప్రయోజనాలదృష్ట్యా ఈ ఐదవ ప్రణాళికలోనైనా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకోకపోతే అది క్షంతవ్యంకాని పొరబాటు కాగలదు. అదనపు వనర్ల సేకరణలో కేంద్రంచేసే సాయాన్ని గత వార్షిక ప్రణాళికలోకన్నా ఎక్కువగా పొందడానికి ప్రయత్నాలుచేస్తూనే వున్న వనర్లలో ప్రాధాన్యత గలిగిన పథకాలను పూర్తిచేయాలి.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు దృష్టిలోపెట్టుకొని సమగ్రాభివృద్ధి సాధించేందుకు అవసరమైన ఇరిగేషన్, విద్యుత్ పథకాలను పూర్తిచేయడంలో యిటీవలికొన్ని సంవత్సరాల విషాదానుభవం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రానికికూడా ప్రత్యేక బాధ్యత వున్న అంశాన్ని విస్మరించరాదు.

వెనుకబడినవర్గాల హక్కులకు రక్షణ

కర్నాటక పి. సి. సి. కార్యవర్గ నిర్ణయం

హుబ్లి, జనవరి 3

వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాలు, జాతులు తదితర పీడితవర్గాల హక్కులకు పూర్తి రక్షణ కల్పించబడుతుందని కర్నాటక పి. సి. సి. కార్యవర్గం నేడు పునరుద్ఘాటించింది.

కార్యవర్గం నేడు ఆమోదించిన రాజకీయ తీర్మానంలో సుదీర్ఘకాల సైనారిటీ ప్రయోజనాలకు కూడా పూర్తి రక్షణ కల్పించేందుకు శాసనపరమైన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

పార్టీ నుంచి తొలగింపబడిన అభివృద్ధి విరోధకశక్తులు తిరిగి తమ తలలు ఎత్తుకొని విజృంభిస్తున్నారని, ప్రజా ప్రతినిధులుగా తలమాణికాలయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ తీర్మానం పేర్కొంది. తీర్మానాన్ని రేపు జరిగే పి. సి. సి. సమావేశం ఆమోదించవలసివుంది.

దేశంలో ప్రజాస్వామ్యాన్నిపటిష్ఠపరచేందుకు అవసరమైనంతగా వుండవలసిందిగా కాంగ్రెసువాదులు, కుల, భాషా, వర్గ విభేదాలను పక్కనపెట్టి సమైక్యం కావలసిందిగా ప్రజలకు ఆ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రప్రభుత్వానికు పోషకవిస్తు దృక్పథాన్ని జవవ్యవహరిస్తూ కార్యవర్గం ఆమోదించిన ముసాయిదా ఆర్థిక తీర్మానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

పోషకవిస్తు కార్యక్రమాలను అడ్డుకునే విధంగా అధికారులపై అంతరంగిక శత్రుదాడులు జరుగుతున్నాయని తీర్మానించింది. కార్యవర్గం అనుసరిస్తున్న విధానాలవల్ల కొత్త బియ్యం కాదా కిలో రెండు రూపాయలకు అమ్ముకున్నామని తీర్మానించింది. విజయవాడపట్టణ పరిధిలోనున్న పర్యవేక్షణ కేంద్రం, వ్యాగన్ పరుగుపాపుకు పేకరించిన ధాన్యం నిల్వలు పోలీసు పెంబలనే చల్లించాలని, తెరకు పాల్పడిన 120 అక్రమాలకు భర చల్లించవలసిందిగా మూడవ తీర్మానం కోరింది. సమావేశం శ్రీధరరావు జగన్నాథరావు అధ్యక్షతన జరిగింది.

విజయవాడ రిక్షా కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు

విజయవాడ, జనవరి 3

విజయవాడ సైకిల్ రిక్షా కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఘనవిజయం సాధించారు.

ఎన్నికలు ఈ నెల 30 వ తేదీన జరిగాయి. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మిన పోరాటాల మొదట ఓటు వేశారు. కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలమధ్య గట్టి పోటీ జరిగింది. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించగా మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులు ఘోర పరాజయం పొందాయారు.

అధ్యక్షులుగా శ్రీ కాకర రాములు, కార్యదర్శిగా శ్రీ బై రెడ్డిబాబు తాయారు, ఉపాధ్యక్షులుగా శ్రీ పాలక సుబ్రహ్మణ్యం, శ్రీ చిలకల శాస్త్రయ్యలు, శ్రీ కాకర సింగారం, శ్రీ మిద్దె ముత్యాలు ఎన్నికయ్యారు.

తక్కువ వంటకు లెవీ మినహాయింపు

విజయవాడ, జనవరి 4

కృష్ణాజిల్లాలోని మెట్టప్రాంతాలలో అనావృష్టివల్ల ఎకరానికి 3, 4 క్వింటాళ్ళకు మించి ధాన్యం పండలేదని, అందువల్ల 8 క్వింటాళ్ళలోపు పండినవారికి లెవీ మినహాయింపు యివ్వాలనిజిల్లారైతుసంఘం ఇటీవల యిక్కడ సమావేశమై డిమాండ్ చేసింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల కొత్త బియ్యం కాదా కిలో రెండు రూపాయలకు అమ్ముకున్నామని తీర్మానించింది. విజయవాడపట్టణ పరిధిలోనున్న పర్యవేక్షణ కేంద్రం, వ్యాగన్ పరుగుపాపుకు పేకరించిన ధాన్యం నిల్వలు పోలీసు పెంబలనే చల్లించాలని, తెరకు పాల్పడిన 120 అక్రమాలకు భర చల్లించవలసిందిగానూ, పట్టణ పరిధిలో బిల్లులను త్వరితంగా రీమభరావలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరింది.

మిశ్రా మృతిపట్ల కేంద్ర మంత్రివర్గ సంతాపం

న్యూఢిల్లి, జనవరి 3

రైల్వేమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా మృతిపట్ల కేంద్ర మంత్రివర్గం నేడు సంతాపం ప్రకటించింది. కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన సమావేశమై సంతాపం ప్రకటించింది.

కాంగ్రెసు కార్యవర్గ సానుభూతి

నెల్లూరు మృతిపట్ల కాంగ్రెసు కార్యవర్గం తీవ్ర సానుభూతిని ప్రకటిస్తూ యిది అభివృద్ధి విరోధక, ప్రజాస్వామ్య వ్యతిరేక, పాసిస్టుశక్తులకు రాజకీయపరమైన పరాజయమని వ్యాఖ్యానించింది. సమావేశానికి శ్రీ బారువా అధ్యక్షత వహించారు.

రైల్వేఉద్యోగుల సంతాపం

మిశ్రాగారి మృతిపట్ల హైదరాబాద్‌లోని రైల్వే వింగులో రైల్వే ఉద్యోగులు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఆయన మృతి దేశానికి ప్రత్యేకంగా రైల్వేలకు తీరని నష్టమని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. యస్. రాజన్ అన్నారు.

ప్రధాని, బారువాల సంతాపం

మిశ్రా అంత్యక్రియల్లో పార్లమెంటరీ పక్షనేత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ దేవకాంత్ బారువా పాల్గొని నివాళులు చేరుతారు. అంత్యక్రియలు ఉదయం 11 గంటలకు జరుగుతాయి.

హోంమంత్రి శ్రీ కాను బ్రహ్మానంద రెడ్డి మధ్యాహ్నమే పాట్నా బయలుదేరారు.

సి.బి.ఐ. అధికారులసంతాపం

బాంబుదాడికి సంబంధించిన విచారణపై కేంద్రప్రభుత్వానికి సహాయం అందజేయడానికి సి. బి. ఐ. అధికారుల బృందం నేడు ఢిల్లీనుండి పాట్నా బయలుదేరింది. విహార్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ సంతాపబృందం

సోవియట్‌లో

మాస్కో, జనవరి 3

మిశ్రా మరణవార్త యిక్కడప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతి కల్గించింది. ఈవిషాదకరమైనదుర్ఘటన రాజకీయ ప్రభావాన్ని ప్రస్తావిస్తూ పెరిగిపోతున్న హింస ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదమని రాష్ట్రపతి శ్రీ వళ్ళదీన్ అలీ అహ్మద్ చెప్పిన మాటలను బుధవారం వార్తా సంస్థలు ఉటంకించాయి

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సంతాపం

నేటి సాయంత్రం సమావేశమైన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రైల్వే మంత్రి శ్రీ యస్. యన్. మిశ్రాకు సంతాపాన్ని తెలియచేసింది.

రామచంద్రన్

రైల్వేమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రాను పాసిస్టు శక్తులు హత్యచేసిన వార్త నిజమైతే వెర్రవడిపోయానని అన్నా డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్ తెలియజేశారు.

అచ్యుతమీనన్ సంతాపం

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ మిశ్రా మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలియచేశారు.

కేరళలో కాంగ్రెస్‌పార్టీ నేడు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంటోనీ, నాయకత్వాన మౌన ప్రదర్శన జరిపింది.

భూపేష్‌గుప్తా, ఇంద్రజిత్‌గుప్తాల ప్రకటన

రాజ్యసభ, లోక్‌సభలలో కమ్యూనిస్టు పక్ష నాయకులైన శ్రీయుతులు భూపేష్ గుప్తా, ఇంద్రజిత్‌గుప్తాలు కలకత్తానుండిఒక ప్రకటనలో రైల్వేమంత్రి శ్రీ యస్. యన్. మిశ్రాకు వ్యతిరేకంగా పార్లమెంటు బయటా లోపలా జరిగిన నిందా ప్రచారానికి యిది సరాకాష్టఅని, పాసిస్టు శక్తులకు రంగంలో దిగినట్టువంటిమతవాదఅభివృద్ధి విరోధులు అతిక్రమించి ఈ నేరం తమదని కాదని నైతిక రాజకీయ బాధ్యతనుండి తప్పించుకోలేరని తెలిపారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ దీపావళి ఉద్యమం వలితాలు ఇవే అయితే, దానిని బలపరుస్తున్నవారు ఆలోచించి వలసిన సమయం ఆసన్నమైందనీ, హత్యకు పాల్పడ్డవారిని, దానివెనుక వున్నవారిని కనుగొని ఎక్కూరం జరగకుండేయటంతా వర్గాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్రపతి సంతాపం

భవిష్యత్తులో ఎంతో అభివృద్ధికరంగా రాగల ఒక గొప్పవ్యక్తి తీవ్రమైన హింసాత్మకచర్యలవల్ల మధ్యలోనే అంతమైపోయిందని రాష్ట్రపతి శ్రీవళ్ళదీన్ అలీ అహమ్మద్ తన సంతాప ప్రకటనలో తెలిపారు.

మనదేశ ప్రజాస్వామ్యానికి, మనం ఎంతగానో ప్రేమించేవ్యవస్థకు హింసాత్మక తర్కలు అత్యంత ప్రమాదకరమైనవి కూడా అయినవని తెలిపారు.

దేశ ప్రజలందరూ ఎక్కడ, ఎటువంటి హింసాత్మక తర్కలను ఖండించి, దేశంలో శాంతియుతవాతావరణాన్ని వృద్ధిచేయడానికి కృషిచేయవలసి అని మనమన్నారు అని అయన తెలిపారు.

మిశ్రా మరణంవల్ల కలిగినంతమేర నిర్వాహకుడ్ని, మంచి స్నేహితుడ్ని కోల్పోయానని తేజపుర్, మిశ్రా కుటుంబ వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సంతాపం తెలియజేశారు.

వ్యక్తిగత ధిక్కార సంతాపం

శ్రీ మిశ్రా మృతికి కొనవర్ప ప్రకటన శ్రీ ధిక్కార సర్వాంగ వ్యక్తిగత చేస్తూ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ మిశ్రా ధైర్యశాలి అని, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ప్రజల ప్రక్కన నిల్చిన స్వాతంత్ర్యమని తెలియజేశారు.

దేశంలో వ్యక్తింపబడిన హింసాపూరిత వాతావరణానికి ఆయన బలి అయ్యారని అన్నారు.

సుందరయ్య ప్రకటన

రైల్వే మంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా మృతికి దారితీసిన బాంబుదాడిని ఖండిస్తూ మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీసి. సుందరయ్య నేడువిజయవాడలో ఒక ప్రకటన చేశారు.

పెంచిన్నులు లేక కమ్యూనిస్టులు నిర్వహించే అటువంటి కార్యక్రమాలపాలు దీపావళి ఎంటి ప్రజా ఉద్యమాలను అపఖ్యాతి పాలు చేసేందుకు మాత్రమే కొడ్డుతుతుంది అన్నారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని శ్రీ సుందరయ్య డిమాండ్ చేశారు. శ్రీ మిశ్రా కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

డాక్టర్ యస్.డి. శర్మ

పాసిస్టు శక్తుల హింసాపూరిత మృత్యుగడలను ప్రతిఘటించి పోరాడవలసిందిగా కమ్యూనిస్టేతర మంత్రి డాక్టర్ యస్.డి. శర్మ విజ్ఞప్తి చేశారు.

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

రైల్వే మంత్రి మిశ్రా హత్యాన్మరణం తనను ఎంతో విచారం కలగచేసిందనీ మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి మిశ్రా వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియచేశారు.

తరుణాని ధి

రైల్వే మంత్రి యస్ యన్ మిశ్రా హత్యకు దారితీసిన బాంబుదాడిని, అత్యంత దుర్మార్గమైన పాశవిక రాజకీయచర్య అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వ్యాఖ్యానించారు.

ప్రజాతంత్రవ్యవస్థలో అటువంటి హింసాత్మక తర్కలు జరపడం నాలా సిగ్గుచేటైన విషయమని తెలిపారు.

ఎస్. యం. జోషి

రైల్వేమంత్రి యస్. యన్. మిశ్రా మృతి పార్టీ సభ్యులందరికీ తీవ్ర ఆగ్రహం కలిగించిందని సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ యస్. యం. జోషి, శ్రీ యస్. ఎ. డాంగే ఒక ప్రకటనలో అన్నారు.

ఇటువంటి హింసాత్మక తర్కలను మానవ్యవస్థ ఉపయోగించడం బ్రిటిష్ పాలనలో ఉండేదని, ప్రజాస్వామ్యం, సోషలిజం వచ్చిన తరువాత ఇటువంటి తర్కలు తమకు తీసుకోవాలని వారు కోరారు.

జయప్రకాశ్ ఉద్యమ అనివార్య ఫలితాలు

మిశ్రా హత్యపై శ్రీ డాంగే విశ్లేషణ

కోలకతా, జనవరి 4

శ్రీ జయప్రకాశ్ నారాయణ అయన అనుచరులు చేపట్టిన ప్రజోద్యమం చివరకు హింసాత్మక రూపం అనివార్య ఫలితమే. రాష్ట్రపతి పాలనవల్ల, రైల్వే మంత్రి శ్రీ మిశ్రా హత్య అని భారత కమ్యూనిస్టుపార్టీ వైస్ చైర్మన్ శ్రీ యస్ ఎ. డాంగే నేడు యిక్కడ కేరళ రాష్ట్రకమ్యూనిస్టు సమితి మహాసభలో అన్నారు.

హత్యా రాజకీయాలవల్ల "సంపూర్ణ విప్లవాన్ని" సాధించాలని కోరుతుంటున్న శ్రీ జయప్రకాశ్, ఆయన అనుచరుల ప్రయత్నంలో జరిగిన మొదటి హత్యయిదని చెబుతూ యిదే చివరి హత్యగా వుండబోదని అనుకోవడం లేదని ఆయన అన్నారు.

తనను ఎదిరించిన నాయకులను హత్యచేసి "సంపూర్ణ విప్లవం" సాధించదలచుకున్నట్లు తుపాకులు, హింస తుపుగుబాటు అని శ్రీ జయప్రకాశ్ చల్లిస్తున్న మాటల వల్ల రుజువైందని శ్రీ డాంగే అన్నారు.

ఇటువంటి రాజకీయాలకు పేరిమునుగు పేయడానికి కొద్ది రోజుల క్రితం శ్రీ జయప్రకాశ్ తుపాకి గొట్టంలోనే అధికారం వుందని చెప్పడం జరిగిందని మావో-సెటుంగ్ విధానాలను ఉటంకించిన ఆయన, ఆయన అనుచరులు వ్యక్తిగత హత్యల ద్వారా దానిని ఆమోదించినట్లు కన్పిస్తున్నారని శ్రీ డాంగే వివరించారు.

కేరళలో కొందరు యువకుల హత్యలకు దారితీసిన మార్క్సిస్టుపార్టీ మిత్రులలో ఈ హత్య కొంత ఆలోచన కల్గించినా ఈ విప్లవ ప్రతిఘాతాన్ని బలపరుస్తున్న వారు దాని పూర్తిబాధ్యతనాన్ని గుర్తించలేదని అన్నారు.

భూగరిష్ట పరిమితి చట్టంపై రిట్

హైదరాబాదు, జనవరి 4

ఆంధ్రప్రదేశ్ భూగరిష్ట పరిమితి చట్టంలోని కుటుంబ యూనిట్ నిబంధన, భూగరిష్ట పరిమితిని లెక్కగట్టేప్పుడు శ్రీ, మైనర్స్ ఆస్తులను కుటుంబ యజమాని ఆస్తిలో కలుపాలనే నిబంధనను సవాలుచేస్తూ దాఖలు చేసిన రిట్‌ను రాష్ట్ర హైకోర్టు నిన్న దాఖలు చేసుకున్నది.

దీనిపై విచారణ జనవరి ఏడవతేదీన జరుగుతుంది.

నిల్చిన స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు.

దేశంలో వ్యక్తింపబడిన హింసాపూరిత వాతావరణానికి ఆయన బలి అయ్యారని అన్నారు.

సుందరయ్య ప్రకటన

రైల్వే మంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా మృతికి దారితీసిన బాంబుదాడిని ఖండిస్తూ మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీసి. సుందరయ్య నేడువిజయవాడలో ఒక ప్రకటన చేశారు.

పెంచిన్నులు లేక కమ్యూనిస్టులు నిర్వహించే అటువంటి కార్యక్రమాలపాలు దీపావళి ఎంటి ప్రజా ఉద్యమాలను అపఖ్యాతి పాలు చేసేందుకు మాత్రమే కొడ్డుతుతుంది అన్నారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని శ్రీ సుందరయ్య డిమాండ్ చేశారు. శ్రీ మిశ్రా కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

డాక్టర్ యస్.డి. శర్మ

పాసిస్టు శక్తుల హింసాపూరిత మృత్యుగడలను ప్రతిఘటించి పోరాడవలసిందిగా కమ్యూనిస్టేతర మంత్రి డాక్టర్ యస్.డి. శర్మ విజ్ఞప్తి చేశారు.

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

రైల్వే మంత్రి మిశ్రా హత్యాన్మరణం తనను ఎంతో విచారం కలగచేసిందనీ మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి మిశ్రా వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియచేశారు.

తరుణాని ధి

రైల్వే మంత్రి యస్ యన్ మిశ్రా హత్యకు దారితీసిన బాంబుదాడిని, అత్యంత దుర్మార్గమైన పాశవిక రాజకీయచర్య అని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి వ్యాఖ్యానించారు.

ప్రజాతంత్రవ్యవస్థలో అటువంటి హింసాత్మక తర్కలు జరపడం నాలా సిగ్గుచేటైన విషయమని తెలిపారు.

ఎస్. యం. జోషి

రైల్వేమంత్రి యస్. యన్. మిశ్రా మృతి పార్టీ సభ్యులందరికీ తీవ్ర ఆగ్రహం కలిగించిందని సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ యస్. యం. జోషి, శ్రీ యస్. ఎ. డాంగే ఒక ప్రకటనలో అన్నారు.

ఇటువంటి హింసాత్మక తర్కలను మానవ్యవస్థ ఉపయోగించడం బ్రిటిష్ పాలనలో ఉండేదని, ప్రజాస్వామ్యం, సోషలిజం వచ్చిన తరువాత ఇటువంటి తర్కలు తమకు తీసుకోవాలని వారు కోరారు.

విశాఖకు గోదావరి నీరు పథకానికి సర్వే సిబ్బంది

హైదరాబాదు, జనవరి 3

విశాఖపట్నానికి గోదావరి జలాలు మళ్ళింపు పథకానికి సవరణతో సర్వే జరుపుటకు సిబ్బందినియమించాలని చేయడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఇక్కడ పత్రికలవారితో అన్నారు.

ఇంతకు ముందు ఉన్న ఫ్యాక్టర్‌కి సవరణ చేసి ఇప్పుడు మాత్రమే ప్రాథమిక సర్వే జరిగింది.

శ్రీశైలం ప్రాజెక్టుకింద రాయలసీమ జిల్లాలో పాగుపుల్యమయ్యే నీటిని గురించే సర్వే జరుపుటకు సిబ్బందిని మంజూరుచేసినట్లు తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానదిపై జూరాల ప్రాజెక్టు విషయంలోకూడా సర్వేకు ఉత్తర్వులు చేసినట్లు, రక్షణమే సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు.

అదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి నుండి మొత్తం బొగ్గుగనుల ప్రాంతాన్ని చుట్టి వచ్చే కుమ్మం రోడ్డు నిర్మాణాన్ని సర్వే జరుపుటకు సిబ్బందిని నియమించినట్లు, ఈ రోడ్డు నిర్మాణానికి వనరుల సమీకరణకు బొగ్గుపై సెస్సును విధించనున్నట్లు నూతనప్రయత్నంగా తెలిపారు.

పూర్ సంస్కరణలు అమలుకొరకు 88 మంది డిప్యూటీ కలెక్టర్లను, 200 డిప్యూటీ తాసీల్దార్లను నియమించినట్లు తెలియచేశారు.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు జరిగితే, ఆ ఫ్యాక్టరీకి అవసరమైన నీటివనరలకు ప్రస్తుతమున్న కాలువను రు. 80 లక్షల వ్యయంతో వెడల్పుచేయడం జరుగుతుందని అన్నారు.

కృష్ణా నదీ జలాల ట్రిబ్యునల్‌కు విజ్ఞప్తి

కృష్ణానదీజలాల వినియోగానికి సంబంధించి ఆయా రాష్ట్రాలు ప్రయోజనాలు పొందుటకు వీలుగా కృష్ణానదీజలాల ట్రిబ్యునల్ త్వరితంగా నివేదికను పూర్తిచేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల రాష్ట్రంలోని మూడు పాంతాల్లో తాను పర్యటన జరిపినప్పుడు అన్నిచోట్ల కృష్ణాజలాల విషయంలో నివేదిక పూర్తి చేయడానికి ఇంకేమాత్రం జాప్యం జరగకూడదని ప్రజలుకోరారని ఆయనతెల్పారు.

గోదావరి నదీజలాల విషయమై కాలం వృధాచేయడం బదులు కృష్ణాజలాల విషయంలో త్వరలో తుదినివేదిక అవసరమని అన్నారు.

రెండు ట్రిబ్యునల్సు వేరే అయినప్పటికి వాటిలో నియమింపబడిన వ్యక్తులు ఒకరే నని అన్నారు.

ఈ విషయాన్ని ట్రిబ్యునల్‌కు సత్వరమే తెలియజేయడానికి, వివరణతో కూడిన తుది నివేదికను పొందడానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందని ప్రజలకు ఆయన హామీ యిచ్చారు.

పసికందుపై అమానుషం

హుజూర్‌నగర్, జనవరి 4

హుజూర్‌నగర్ తాలూకా కందిబండ గ్రామంలో కూలిపని చేసుకుంటూ బ్రతుకుతున్న శ్రీ సుంకుల తిర్నయ్య కుమారుడు శ్రీనివాసులు అనే 9 సంవత్సరాల బాలుడు చీరలు ఎత్తుకపోయాడని డిసెంబరు 22 న శ్రీయుతులు కోమటి నారాయణ, బాకరి గడ్డయ్య ఏరుగుయులు శ్రీనివాసులును శ్రీ 10వ్ల పట్టాబిరెడ్డి ఇంటికి ఎట్టుకపోయి చితక బాదినారు.

అరోజు అర్ధరాత్రివరకుపట్టాబిరెడ్డిఇంటి వద్దనుంచి పెట్టినచిత్రహింసలకు భరించలేక బాలుడు మరణించాడు.

బాకరి గడ్డయ్య చంద్రకోలతో కొట్టగా మరొకడు మెల్లతీసికొని బాదాడు. అందరూ కలిసి ఆ పసికందును ఇష్టమొచ్చినట్లుకొట్టి చివరకు కంపలో, మర్మస్థానంలో కారం పోసి అటోదిటోమని ఏడుస్తున్నా వదలక చిత్రహింసలు చేశారు.

అర్ధరాత్రి త్రాళ్ళతో తేళ్ళు కుట్టి ముఖ్యాంశమ్మ గుడివద్దకు తీసుకుపోయి ఒక వడుప మరొకవారి అక్కడకొట్టి కోమటి నారాయణ ఇంటికి తీసుకుపోయినారు. ఇదే గాక కాలే సిగిరెట్టుతో ఛాతీపైన, వీపు ముక్కులో కుడికాలు తొడ పై భాగము కాల్చారు. అక్కడినుండి బాకరి గడ్డయ్య ఇంటికి తీసుకుపోయి గొంతుపై కాలవేసి తొక్కి హింసించి అర్ధరాత్రంతా అక్కడే పడుకోబెట్టారు.

23 న శ్రీ పిన్నపరెడ్డి కుటుంబరెడ్డి ఇంటికి తీసుకెళ్ళి హింసించారు. ఈ హింసలు భరించలేక తోక్యం చేసుకున్న శ్రీ తిరయ్యను కొట్టారు. ఈ సమయంలో శ్రీనివాసులు తప్పించుకొని బయటపడ్డాడు.

ఈ అమానుషకాండను పాల్పడ్డవారు శ్రీ సుంకుల తిర్నయ్యను ఇంకా బెదిరిస్తూనే వుండారు. శ్రీ తిర్నయ్య విజయవాడలో పోలీసు సమక్షంలో సత్యపి ఏమీ జరగలేదని తెలిపాడు. ఈ తీరును నారాయణ సదీయిన ప్రజాసంఘాల నాయకులు పి. రామకోటేశ్వరరావు సత్యనారాయణబాబు తదితరులు ఖండించారు.

పరిశ్రమల ప్రోత్సాహకాలు

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక విధానం

హైదరాబాదు, జనవరి 4

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం ప్రకారం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ఆమోదించిన పథకాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి.

పరిశ్రమలకు పెట్టుబడి సబ్సిడీ, వడ్డీ రాయితీ, విద్యుత్ సుంకం రాయితీ, పన్ను రాయితీ, పెట్టుబడి పథకం, పరిశ్రమలకు భూమి కేటాయింపు, పరిశ్రమలకు నీటి సరఫరా, పరిశ్రమలకు రవాణా సౌకర్యాలు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా, పరిశ్రమలకు ముడిసరుకు సరఫరా, పరిశ్రమలకు మార్కెటింగ్ సౌకర్యాలు, పరిశ్రమలకు సాంకేతిక సహాయం, పరిశ్రమలకు సాంకేతిక సమాచారం, పరిశ్రమలకు పారిశ్రామిక సమాచారం, పరిశ్రమలకు పారిశ్రామిక సమాచారం, పరిశ్రమలకు పారిశ్రామ

"అమ్మాయిలూ జాగ్రత్త" చిత్రంలో నరసింహరాజు, సుధీర్

"నాటు" చిత్రంలో ఫణి, మురళీమోహన్

"చిల్లర దేవుళ్లు"

ఆంధ్రదేశం తెలుగు నాడులో, తెలంగాణా ప్రాంతంలో పెత్తందార్ల దౌర్జన్యాలకు, హింసలకు గురి అయిన శ్రమజీవుల దయనీయమైన గాథలను అక్కడి వ్యావహారిక భాషలో శ్రీ దాశరథి రంగాచార్యులు కళ్ళకు గట్టినట్లుగా రచించిన "చిల్లర దేవుళ్లు" నవల సాహిత్య అకాడమీ బహుమతి నందుకోవటం, పాఠకులకు విదితమే.

తమిళనాడు శ్రీ కాకతీయ పిక్చర్సు వారు ఆ "చిల్లర దేవుళ్లు" నవల కథా వస్తువునే శ్రీ టి. మాధవరావు నిర్మాతృత్వంలో, కనులు కనులుగజేసే చిత్ర రాజంగా చిత్రీకరించటం, ఆంధ్ర ప్రేక్షకులకు మరో ప్రత్యేకాకర్షణీయ మైనది.

అవిరత సంగీత తత్రవర్తి కె. వి. మహాదేవన్ (సంగీతం) కలయికతో యింకో విశేషం. తమిళపాటి మాటలు, పాటల్యు దర్శకత్వం వీటన్నిటికి తోడుగా ఎన్. టి. రామారావు నటించిన చిత్రాన్ని ప్రత్యేకంగా అక్షింపిస్తున్నవి. చిత్రం ప్రత్యేకత :

ఇన్ని విశేషాలతో ఇంతమంది పేరు కలిగిన కళాకారులు కలయికతో నవరసభరితంగా నిర్మింపబడనున్న యీ చిత్రంలో యింకా జగ్గయ్య, సత్యనారాయణ, కాంతారావు, రాజబాబు, అల్లు రామలింగయ్య, ముక్కామల నాగభూషణం ముఖ్యభూమికలకు దీటుగా నున్నారు. కళాదర్శకులు ఎస్. కృష్ణారావు రంగస్థల సౌకర్యములను విరజిమ్మేటి ఆ సౌకర్యములను కెమెరాలో నేర్పుగా బంధించి ప్రేక్షకులకు కనువిందు కలుగచేసే బాధ్యత పి. కుటుంబరావు, శ్రీధరణి, ఎడిటింగ్ బాధను తమతమ నిర్వహిస్తున్నారు

వైజయంతి మూవీస్ "ప్రొడక్షన్ నెం.1"

యువ విద్యావేత్త అయిన అశ్వనీదత్ బి. యస్.సి. ఇంజినీరింగ్ కలర్లో వైజయంతి మూవీస్ పేరిట నిర్మించనున్న చిత్రం జనవరి 3 న రికార్డింగ్‌తోను, జనవరి ఆరున షూటింగ్ ప్రారంభం కానున్నది. ప్రత్యేకతకోసమనే అక్షలాది ప్రేక్షకులకు కానుకగా సమర్పించబడే యీ చిత్రంలో ఎన్. టి. రామారావు పాత్రపోషణ ఒక విశేషమైతే, అయనకు జంటగా నటిస్తున్న వాణిశ్రీ వేషధారణ మరో విశేషం. అతిథులు (పాటలు) మహాదేవన్ (సంగీతం) కలయికతో యింకో విశేషం. తమిళపాటి మాటలు, పానయ్య దర్శకత్వం వీటన్నిటికి తోడుగా ఎన్. టి. రామారావు నటించిన చిత్రాన్ని ప్రత్యేకంగా అక్షింపిస్తూ నిర్మాణం చేయటం ప్రత్యేకత :

స్వతంత్రం వచ్చింది

నేటి యువతరంలో అశాంతి !
నేటి విద్యార్థులలో అశాంతి !
నేటి ఉద్యోగస్తులలో అశాంతి !
అంతటా అశాంతే.....

నేటి ప్రగతి పథంలో ప్రజల పాత్ర వహిస్తున్న 'విప్లవ ఘోషి'కి విముక్తి ఎప్పుడు? స్వతంత్రత్వం వచ్చి యిరవై ఏళ్ళయింది...అన్నటివంటి...

ఇన్నేళ్ళు గడిచినా - ఈ నాటికి సామాన్య మానవుడు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోరుకోలేక పోతున్నాడు. ఎందువలన? ఎక్కడుంది యీ లోపం? ఎంతకాలానికి మారుతుంది యీ లోకం? అభివృద్ధి పంథ ప్రయత్నించినా అరికట్టలేము

రేపటి భవిష్యత్తుకు యీ నాటి వ్యక్తిత్వాన్ని అయిప్రదం చేయటానికి రామజోగయ్య సంగీతంలో సమర్పిస్తున్నారు డా. కె. ప్రభాకరరెడ్డి

చిత్రం మొదటివంతు భాగం-సముద్ర తీరంలోను, సముద్రం మీదను చిత్రీకరించడం ఉదయచిత్రంలో యిది ప్రథమం కైర్య పాహనాలతోపాటు ఓడ్పు నౌకలతో కూడుకొన్న యీ కార్యక్రమాన్ని తిరుపతిలో 12 వ తేదీ నుండి కాకినాడ నటీ - నటులు రవికాంత్, జయప్రద డా॥ జయరామిశర్మ, సహాయకపాత్రధారులు పెమ్మసాని, శ్యామసుందరి, చంద్రరాజు, కిడుదల - నవయిన.

"రామయతండ్రి" ఈ నెల 14 విడుదల

జనవరి 14 వ తేదీన విశాలాంధ్రలో విడుదల అవుతున్న "రామయ తండ్రి" చిత్రానికి.

కథ - పద్మనాభరావు
చిత్రానువాదం - మాటలు - పాటలు - "మల్లెమాల".
సంగీతం - సత్యం కె.మోహన్ కె యస్.

"రామయతండ్రి" చిత్రంలో జయంతి

ప్రకాశ్, కూర్పు - మార్తాండ్, సహాయ దర్శకత్వం - బి. హెచ్. విశ్వనాథ్ (విజయ) ప్రొడక్షన్ కంట్రోలర్ - డి. కృష్ణమూర్తి, దర్శకత్వం - బి. ప్రకాశ్ రెడ్డి యస్ రెడ్డి

కువారాబాబు జనవరి 10 విడుదల

ప్రొఫెసర్ యోగి. దాని పరిణామాలు ఇతివృత్తంగా అ వ్యాధికి లోనైన తన కొడుకు మక్కువతో ఏమహాయోగి ఈస్టు మన్ కలరులో రైస్టు చేసి. రక్షణాలాగా నటించిన చిత్రం.

ఎనోక్ మెహో, భారతి మనోరమ్యతమిళ ఆర్ట్ మూవీస్ తిరుపతి ముక్కుగుంటూరు నటించిన దర్శకత్వం సంజీవకుమార్, హీరో మాలిని, అమితాబ్ లు యాడా చిన్న చిన్న వేషాలలో కనిపించి ఈ చిత్రానికి గ్రేడ్ రోమన్ సంగీతమందించిన వసంతరావు కృష్ణద్వారా ఈనెల 10 న ఆంధ్రలో విడుదల



"వెలుగుబాటలు" చిత్రంలో జూ॥ జానకి, మాస్టర్ రాము, శీన, జేబీగారి

వెలుగుబాటలు

బ్రతుకు పనే సాగరంలో - పయనించే నావలు - నావకు చుక్కాని విడిపోయినప్పుడు దిక్కు తెలియని ఏ అంధకార గమ్యానికో దారితీస్తుంది. బ్రద్దలయి ముక్కలైపోయిన యీ పడవ తిరిగి అతుకులు బాటు మూవీస్ వారు కనుకగుర్తించబడ్డారు "వెలుగు బాటలు" పేరుతో నిర్మిస్తున్న సామాజిక చిత్రం

ఇప్పటికి దాదాపు 7 రీళ్ళు చిత్రీకరించబడిన ఈ చిత్రంలో గిడుగు (లీడర్, ప్రజా కవి రెడ్డి అల్లు రామలింగయ్య, గోకిన రామారావు, పి. హెచ్. కృష్ణమూర్తి, సమన్వయకర్తలో నిర్వహిస్తూ సమన్వయకర్తలో నిర్వరామంగా జరిగి సాల్ సర్కు మినహాయించి 27 వ తేదీతో షూటింగ్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి

ఈ చిత్రానికి కథ మాటలు : గిజేపా పాత్రో, స్క్రీన్‌ప్లే దర్శకత్వం : లక్ష్మీదీపక్ సంగీతం : సత్యం, ఫొటోగ్రఫీ : దేవరాజ్, ఎడిటింగ్ : మార్తాండ్

తన్నీరు నాగు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు అల్లురామలింగయ్య త్యాగరాజు రావు గోపాలరావు, సాక్షి రంగారావు రాజా, ప్రభాకరరెడ్డి కుర, ప్రభ, జానకి ముఖ్యపాత్రధారులు నూతన

సినిమా

"జమీందారుగారి అమ్మాయి" చిత్రంలో శారద

జీవన్ వర్గకల్పనతో అద్భుత ఆత్మీయ కథతో రెండుపాటల తీతువుపిట్టలు, పిట్టలు కూతలు - కమలానికి నూవ్వుడు దూరం ఎంతోదూరం"... పాడాలనే పున్నది - వినిపెట్టి మనసిచ్చే మనిషుంటే...హాయిగానే పున్నదిరా" అనే యీ రెండు పాటలు. చారు పాత్రధారులు ప్రభాకరరెడ్డి చారుపాని పాత్రధారిణి సావిత్రి, కాంతన వీరిపమక్షలో నూతన నటుడు ఎం. వినయకుమార్ మీద చిత్రీకరించారు. అక్టోబరు ఇరవై ఐదున ప్రారంభమైన యీ చిత్రం షూటింగు కార్యక్రమాలు పూర్తి కాకుండా రెగ్యులరుగా వరంగల్లు పలు ప్రాంతాలలో, శ్రీ పారది స్టూడియోస్‌లోనూ, చిత్రీకరణ జరుగుతూనే వుంది. ఇప్పటికి అరు రీళ్ళు చిత్రీకరణ జరిగింది.

మాతవ నటీనటులు ఎం. వినయకుమార్, ఎ. రామకృష్ణారావు, కుమారి ఉమా భారతితోపాటు ప్రభాకరరెడ్డి. త్యాగరాజు, సావిత్రి, కాంతన, రమ్యశ్రీ, నర్తకి టి. రాజేశ్వరి మొదలగువారు నటిస్తున్న యీ చిత్రం షూటింగు కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయదలిచారు

దర్శకత్వం : శ్రీ టి. మాధవరావు. కథ, మాటలు : దాశరథి రంగాచార్యులు. సంగీతం : కె. వి. మహాదేవన్, పాటలు : ఆత్రేయ, ఆత్రేయ, దాశరథి, పి. నారాయణ రెడ్డి. కెమెరా మోహనన్, ఎడిటింగ్ : పి. నీలకంఠ రావు, ప్రొడక్షన్ మేనేజర్ : ఎ. ఎస్. ప్రకాశ్, ఆర్ట్ డైరెక్టర్ : ఎం. ఎస్. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : కె. వి. సుబ్బారావు, సంజీవి, టెక్నికల్ ఇన్చార్జి ఎస్. జనార్దన్.

లేడీ కిల్లర్

అక్షయలాన్సర్ పతాకం పేరిట హీరోగా, నిర్మాత దర్శకుడు రాజీ, బి.నాలు నటించిన చిత్రం. ఇత్తడ్డువారి తమ్మనూ కిలర్ పేరిట - షూటింగ్ పూర్తి మద్రాస్ చిత్రపురి.

టి. కె. నటరాజ్ సమర్పణలో అజిత్ ప్రొడ్యూసర్ నిర్మిస్తున్న ఈ చిత్రం జాతీయ సమైక్యతకు ఆదర్శం. హాస్యం, జానపద పాటలతో ఎంటర్ టైనర్ గా గిరిక్ ఎంటర్ టైనర్ గా.

"పన్నెటికలు" చిత్రంలో జయంతి

"పదవు-సంస్కారం" చిత్రంలో జయ

"యశోదా కృష్ణ" చిత్రంలో జమున

"హారిక్ కాంత్" చిత్రంలో రాకేష్ పాండే, అశ్వనీదేవ్

దిల్ దివానా జనవరి 11 విడుదల

జయదాయక రత్నదీప కళా సంస్థ, అమణా ఇవాన్ ప్రొడక్షన్, సమర్పణలో దుర్గాపోటో యువ తారాచిగురు యువ్వగు ఆర్ రాయ్ పొడ్డుమాటి ఆధ్వర్యంలో కలసి నిర్మించిన యీ చిత్రం ఆకట్టుకొని అల్లరిచేసి ఆడలేదే జమున (రణధీర్) నీతా (జయధీర్), ఎంత చక్కగా ఇష్టి చెప్పినది నిరూపించింది

నరేంద్రబాబు గ్రాఫిక్ - అర్ డి. బర్మన్ సంగీత సారథ్యం పెద్దటి పిక్చర్స్ ద్వారా ఈనెల 11 న ఆంధ్రలో విడుదల

జి. డి. ఆర్. ప్రగతి

(4 వ పేజీ తరువాయి)

స్తుంది. యూనియన్ 450 మార్కు (జర్మన్ నాణెం)లు చెల్లిస్తుంది. చివరిదూ పండ్ల వరలో 450 మార్కులు చెల్లిస్తుంది.

వైద్య సదుపాయాలు

